క్లుప్తంగా

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ


పంపిణీ చేసిన సైకిళ్లతో విద్యార్థులు

కమాన్‌పూర్: మండలంలోనిరొంపికుంట జెడ్పీ పాఠశాలలోని విద్యార్థినులకు ఎన్‌టీపీసీ సంస్థ సీఎస్సార్ సీడీ ఆధ్వర్యంలో గురువారం సైకిళ్లను పంపిణీచేసింది. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ కట్కం రవీందర్, ఉపసర్పంచ్ గుమ్మడి సతీశ్, హెచ్ఎంచంద్రయ్య, ఎస్ఎంసీ చైర్మన్ రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ రికార్డుల పరిశీలన


రికార్డులను పరిశీలిస్తున్న శరత్‌కుమార్

కమాన్‌పూర్: మండలంలోని కమాన్‌పూర్, సిద్ధిపల్లె జీపీలో ఉపాధిహామీ పనుల రికార్డులను గురువారం జిల్లా అంబుడ్స్‌మెన్ అధికారి తిమ్మరాజు శరత్‌కుమార్ పరిశీలించారు. ఉపాధిహామీ కూలీల హక్కులు, పనులు, నిధుల దుర్వినియోగానికి సంబంధించిన 22 అంశాలపై చర్చించారు. అనంతరం శ్మశానవాటికను పరిశీలించి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఏపీవో మల్లేశ్వరి, కార్యదర్శులున్నారు.

క్రీడాప్రాంగణం ఏర్పాటుకు స్థలాల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

రామగిరి: మండలంలోని వివిధ గ్రామాల్లో క్రీడాప్రాంగణాల ఏర్పాటుకు స్థలాలను గురువారం మండల అధికారులు పరిశీలించారు. రత్నాపూర్,రాజాపూర్, ఆదివారంపేట, పన్నూరు, వెంకట్రావుపల్లి గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలకు స్థలాలను ఎంపికచేశారు. క్రీడాప్రాంగణాల బోర్డులను త్వరలో ఏర్పాటుచేసి పనులు ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో రమేశ్, తహసీల్దార్ చల్ల రాంమోహన్ తెలిపారు. సర్పంచ్‌లు పల్లె ప్రతిమ, పాశం ఓదెలు, మైదంకుమార్ అల్లం పద్మ, ఎంపీఓ కాటం భాస్కర్, ఆర్ఐలు పొట్ట రాజబాబు, దూస సతీశ్, రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం సదానందంగౌడ్, పంచాయతీ కార్యదర్శి రమ్య పాల్గొన్నారు.

నోట్‌బుక్కులు అందజేత



రామగుండం: ఎన్టీపీసీ ప్రభావిత గ్రామమైన కుందనపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం ఎన్టీపీసీ సీఎస్ఆర్ విభాగం నుంచి నోటుబుక్కులు పంపిణీచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం.లింగమూర్తి, అంతర్గాం ఏఎస్సై బుచ్చినాయుడు, హెడ్‌కానిస్టేబుల్ రవీందర్, ఉపాధ్యాయులు రిజ్వానా భాను, సత్యనారాయణ, ప్రసన్నలక్ష్మి, రాజకుమారి, జక్కుల నారాయణ ఉన్నారు.

ఫర్నీచర్ అందజేత


ఫర్నీచర్ అందజేస్తున్న సొసైటీ సభ్యులు

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని ఎండీహెచ్‌డబ్ల్యూ బాలల సంరక్షణ సంస్థకు క్రెడిట్ సొసైటీ సభ్యులు గురువారం ఆశ్రమానికి 15 మంచాలు, 2 రాక్స్, ఒక కూలర్, 15 పరుపులు, ఒక వాషింగ్ మిషన్ అందించారు. కార్యక్రమంలో క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడు ఎ.శ్రీధర్‌రావు, ఉపాధ్యక్షుడు ఎండీ. నాజీర్ అహ్మద్, డైరెక్టర్లు గోషిక అశోక్, రాంనారాయణ, ఆశ్రమ నిర్వాహకులు పోచంపల్లి రాజయ్య భూలక్ష్మి పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ న్యూమారేడుపాక ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.10వేలు విలువైన స్టడీ మెటీరియల్ అందించారు. రాబోయే పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులను హెచ్ఎం శోభన్‌రావు, ఉపాధ్యాయులు అభినందించారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు రాజేందర్, మల్లికార్జున్, ప్రమోద్‌కుమార్ రెడ్డి, ఎంఎస్ టాండన్, గంగాధర్, చక్రవర్తి, లక్ష్మారెడ్డి, రామస్వామి, సారయ్య, హెచ్ఎం శోభన్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మన ఊరు మనబడి

పనులు పూర్తి చేయండి

జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి

ఎలిగేడు/ముత్తారం/రామగిరి: ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం మన ఊరు–మనబడి కార్యక్రమం చేపట్టిందని ఇందులో భాగంగా చేపడుతున్న పనులు త్వరగా పూర్తిచేయాలని డీఈవో డి.మాధవి అధికారులను ఆదేశించారు ఎలిగేడు మండలంలోని ధూళికట్ట, రాములపల్లి ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీచేసి పనులను పరిశీలించారు. జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ను సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సిద్ధంకావాలని సలహాలు, సూచనలు అందించారు. ఉపాధ్యాయులను అడిగి సందేహాల ను నివృత్తి చేసుకోవాలన్నారు. ముత్తారంమండలంలోని ఖమ్మంపల్లి ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మనబడి పనులను ఎంపీడీవో కలికోట శ్రీనివాస్ పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని, వేగంగా పనులు పూర్తిచేయాలన్నారు. రామగిరి మండలంలోని రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపడుతున్న పనులను ఎంపీడీవో ఇనుముల రమేశ్, తహసీల్దార్ చల్లా రాంమోహన్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎలిగేడు, సుల్తాన్‌పూర్ పాఠశాలల జెడ్పీహెచ్ హెచ్ఎంలు సుదర్శనం, జీవన్‌రెడ్డి ధూళికట్ట ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పోలు సత్యనారాయణ, సీఆర్పీ లు లక్ష్మీనారాయణ, శ్వేత, సర్పంచ్ సముద్రాల రమేశ్, ఎంపీవో వేణుమాధవ్, ఎంపీఓ కాటం భాస్కర్, సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ, ఆర్ఐలు పొట్ట రాజబాబు, దూస సతీశ్, హెచ్ఎం సదానందంగౌడ్, పంచాయతీ కార్యదర్శి రమ్య ఉన్నారు.


వివరాలను తెలుసుకుంటున్న డీఈవో మాధవి


పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

అధికారుల అలసత్వంతో నిలిచిన పనులు

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామంలో యోగాశాల పనులు అధికారుల అలసత్వం కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నిలిచిపోయాయని ఎంపీటీసీ దొడ్ల గీతారాణి అన్నారు. గురువారం గ్రామంలోని యోగాశాలను ఆమె పరిశీలించి మాట్లాడారు. నేషనల్ ఆయూష్ మిషన్ పథకంలో భాగంగా గతేడాది యోగాశాల ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయని కాని కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయన్నారు. గతంలో ఎన్నోసార్లు మండల సభల్లో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. యోగాశాల విషయంపై పంచాయతీరాజ్ ఏఈ రవికుమార్‌ను వివరణ కోరగా గతంలో ఇక్కడ పనిచేసిన ఏఈకి వివరాలు తెలుసని సమాధానం దాటవేస్తున్నాడు. ఎన్నిసార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారులు స్పందించి యోగాశాల పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.


అసంపూర్తి భవనాన్ని పరిశీలిస్తున్న ఎంపీటీసీ

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

పెద్దపల్లిరూరల్: రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని పెద్దపల్లి నియోజకవర్గ బీజేపీ పాలక్ వన్నాల శ్రీరాములు అన్నారు. జిల్లాకేంద్రం శివారు రంగంపల్లిలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మోదీ పాలనను ప్రజలు మెచ్చుకుంటున్నారని, బీజేపీకి ఆదరణపెరుగుతుండడంతో కార్యకర్తలపై రాష్ట్రప్రభుత్వం అక్రమంగా కేసులు పెడుతోందన్నారు. నాయకులు గొట్టిముక్కల సురేశ్‌రెడ్డి, కర్రె సంజీవరెడ్డి, పిన్నింటిరాజు, శ్రీధర్, కేశవరావు, సమ్మయ్య, శ్రీనివాసరావు, సదానందం, నర్సింగం, ఫహీం, ఫయాజ్, రాజవీరు, మనోహర్, ప్రమోద్‌రావు, తిరుపతి, సందీప్, సంతోష్ విజయ్ తదితరులున్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలకు సమాచారం లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తూ అయోమయం సృష్టిస్తున్నారని సమావేశంలో పాల్గొన్న కొందరు శ్రీరాములుకు ఫిర్యాదుచేశారు. దీనికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పార్టీ అధిష్టానం సూచించిన అభ్యర్థి విజయానికే కలిసికట్టుగా పనిచేయాలని శ్రీరాములు వారిని సముదాయించారు.


కార్యకర్తలతో మాట్లాడుతున్న శ్రీరాములు

బీఎస్పీలో 50 మంది చేరిక

ఓదెల: మండలంలోని ఓదెల గ్రామం నుంచి బీఎస్పీ రాష్ట్రకార్యదర్శి దాసరి హన్మయ్య ఆధ్వర్యంలో 50మంది బీఎస్పీలో చేరారు. ఓదెల గ్రామానికి చెందిన బుడిగె మానస, పిట్టల అనుష, ఓల్లాల రజిత, బీరం సునీత, నూతి లావణ్య, పిట్టల కుమార్, పిట్టల శ్రీనివాస్, తోట వెంకటేశ్, గడ్డం సునీతతో పాటు 50 మంది చేరారు.

వాహనాల తనిఖీ

ఓదెల: మండలంలోని పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొమిర, మడక, కనగర్తి, పొత్కపల్లి గ్రామాల్లో ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో గురువారం వాహనాలు తనిఖీచేశారు. ఆయా గ్రామాల మీదుగా జమ్మికుంట , సుల్తానాబాద్ వైపు వెళ్లే వాహనాలను తనిఖీచేసి అనుమతి లేని వాహనాలకు జరిమానా విధించారు.

మిద్దెతోట, రైతునేస్తం పురస్కారాలు

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని సదాశయ ఫౌండేషన్ సభ్యుడు టి.శ్రవణ్‌కుమార్, బత్తిని శంకర్‌గౌడ్ రచించిన మిద్దెతోట, రైతునేస్తంలకు పురస్కారాలు అందుకున్నారు. హైదరాబాద్ లక్డీకపూల్‌లోని సురాన ఆడిటోరియంలో తుమ్మేటి రఘోత్తం రెడ్డి చేతులమీదుగా ఈ పురస్కారాలు అందుకున్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

రామగిరి: మండలంలోని వెంకట్రావ్‌పల్లి పంచాయతీ పరిధి కేకేనగర్ తండాలో గుడుంబా తయారు చేస్తున్నారనే సమాచారంతో సోమవారం ఎక్సైజ్ సిబ్బంది దాడులు చేసినట్లు మంథని ఎక్సైజ్ సీఐ గురువయ్య తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ భూక్యా నాయక్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు చేసి సుమారు 150 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 5 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు బాధ్యులైన గ్రామానికి చెందిన బొంతల రాజేశ్వరి, బొంతల భాస్కర్‌పై కేసులు నమోదుచేసినట్లు పేర్కొన్నారు. గుడుంబా తయారు చేసినా, విక్రయించినా కేసులు నమోదుచేసి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వినోద్‌రాథోడ్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రయోగాలపై అవగాహన

పాలకుర్తి: మండలంలోని కుక్కలగూడూర్, ముంజంపల్లి జెడ్పీ పాఠశాలల్లో విద్యార్థులకు గణితం, జీవ, భౌతిక, రసాయన శాస్త్రాల పాఠ్యాంశాలకు సంబంధించిన బోధనా ప్రయోగాలు, కృత్యాలపై అవగాహన కల్పించారు. గత కొన్ని నెలలుగాజిల్లా వ్యాప్తంగా అన్నిప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మొబైల్ సైన్స్ ల్యాబ్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయా సబ్జెక్ట్‌లకు సంబంధించిన ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు ప్రత్యక్షంగా వివిధరకాల ప్రయోగాలు చేసి చూపించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు జింక మల్లేశం, శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి రవినందన్‌రావు, రిసోర్స్ పర్సన్లు అంజన్‌కుమార్, జొన్నలగడ్డ రవీందర్, హరిప్రసాద్, రవూఫ్, వెంకటేశ్, బాలు, సుజాత, అంతయ్య, శ్రీధర్ పాల్గొన్నారు.


ప్రయోగం చేసి చూపుతున్న అంజన్‌కుమార్

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

గోదావరిఖనిటౌన్: పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని టీఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నాయకులు గురువారం బిక్షాటన చేశారు. టీఎస్ఎస్ఎఫ్ పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు ఎండీ. వాజీద్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన కూడళ్లలో బిక్షాటనచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్లుగా రూ.3,300 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద విద్యార్థులు నష్టపోతున్నారని, బకాయిలు విడుదల చేయాలని లేకపోతే ప్రగతిభవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. పెద్దపల్లి సత్యనారాయణ, నిమ్మకాయల ఏడుకొండలు, కోటగిరి పాపయ్య, సంఘపు రాజు, ఓదెలు, శ్రీనివాస్, కళావతి, అశ్విని, రాజనర్సు, విదార్థులు పాల్గొన్నారు.


బిక్షాటన చేస్తున్న విద్యార్థులు

ఆర్టీసీ కల్యాణ మండపం నిర్మించాలి

గోదావరిఖని: ఆర్టీసీ కార్మికుల కోసం కల్యాణ మండపం నిర్మించాలని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. గురువారం హైదరాబాద్‌లో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిసి వినతిపత్రం అందించారు. గోదావరిఖని బస్టాండ్‌లో ప్రయాణికులకు వసతుల కల్పనకు నిధులు కేటాయించాలన్నారు. గోదావరిఖనిలో 600 మంది ఆర్టీసీ కార్మికులు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఉన్నారని వారి కుటుంబాల్లో శుభకార్యాలు నిర్వహించుకునేందుకు ప్రైవేట్ ఫంక్షన్‌హాళ్ల కోసం ఇబ్బంది పడుతున్నారన్నారు. ఆర్టీసీ ద్వారా కల్యాణ మండపం నిర్మిస్తే కార్మికులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే చందర్

లారీడ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి

పాలకుర్తి: కుందనపల్లి యాష్‌పాండ్ నుంచి బూడిద సరఫరా చేసే లారీడ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని బీజేపీ నాయకులు కౌశికహరి అన్నారు. గురువారం బసంత్‌నగర్ సమీపంలోని శ్రీబుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన యాష్‌పాండ్ లారీడ్రైవర్ల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. యాష్‌పాండ్‌లో పని చేస్తున్న లారీడ్రైవర్లకు మెరుగైన వేతనాలతో పాటు అడ్వాన్స్, బోనస్‌లు ఇప్పించేందుకు యజమానులతో చర్చిస్తామని, రెండు, మూడురోజుల్లో డ్రైవర్ల సమస్యలపై లారీ యజమానులతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఇందుకు యజమానులు సహకరించాలన్నారు. నాయకులు రవి, కుక్క గంగాప్రసాద్, పెద్దపల్లి పవన్, శ్రీనివాస్, రాజశేఖర్, సాయి, స్వామి, డ్రైవర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కౌశికహరి

క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి



గోదావరిఖని: రామగుండం నియోజకవర్గస్థాయిలో జరిగిన అభివృద్ధి పనులపై రూపొందిన న్యూఇయర్ క్యాలెండర్‌ను మంత్రి కేటీఆర్ గురువారం ఎమ్మెల్యే చందర్‌తో కలిసి హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. నియోజకవర్గ అభివృద్ధికి మరింత సహాయ, సహకారాలు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఈవో మాధవి

సుల్తానాబాద్: టీపీటీఎఫ్ క్యాలెండర్ డైరీని గురువారం రాష్ట్రకార్యదర్శి మాడుగుల రాములు, సీనియర్ ఉపాధ్యాయులు కోల రాజమల్లు, జీవన్ రాజు కలిసి డీఈవో మాధవి ఆవిష్కరించారు. కార్యక్రమంలోజిల్లా అధ్యక్షుడు చింతకుంట్ల పోచయ్య , ప్రధాన కార్యదర్శి బండిపెల్లి పర్శురాములు జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం రాజనర్సు కుమార్‌గౌడ్, టి.శంకర్, మండల సాంబయ్య, జిల్లా కార్యదర్శి వడ్లకొండ స్వామి టీచర్లు పాల్గొన్నారు

సహకార సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మంథని: మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన న్యూఇయర్ క్యాలెండర్‌ను జెడ్పీ చైర్మన్ పుట్టమధు, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్‌తో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ పుట్ట మధు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను కొనియాడారు. సంఘం ద్వారా గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయడం, అందులో అత్యధికంగా 34కేంద్రాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సహకార సంఘంలో సన్న చిన్నకారు రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు నిర్ణయించిన ధరలకే విక్రయిస్తున్నామని రైతులు సేవలను వినియోగించుకోవాలని కోరారు. సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, ఎంపీపీ కొండ శంకర్, రైతుబంధు అధ్యక్షుడు ఆకుల కిరణ్, ఎక్కటి అనంతరెడ్డి, మిరియాల ప్రసాద్‌రావు, పెండ్లి చైతన్య ప్రభాకర్, ఏగోళపు శంకర్ గౌడ్, తదితరులు ఉన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ మధు

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

గోదావరిఖని: రవాణా రంగం కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు వేల్పుల కుమారస్వామి డిమాండ్ చేశారు. గురువారం ప్రధానచౌరస్తాలో సంఘర్షణ యాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈనెల 3 నుంచి 11వరకు రవాణా రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా సంఘర్షణ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఈనెల 9న బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. బహిరంగ సభకు జిల్లాలోని ఆటో,ట్రాలీ, టాక్సీ,వ్యాన్, అద్దెబస్సులు, ఆర్టీసీ, ట్రాక్టర్ తదితర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు వేలాదిగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలన్నారు. పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించాలని, 2019 మోటార్ వాహన చట్టంలో సవరణలు చేయాలని, ఆర్టీసీ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలనే డిమాండ్లతో యాత్ర నిర్వహిస్తున్నామన్నారు.నాయకులు మల్లేశ్, కె.జనార్దన్, శంకర్, రవి, సుమన్, రహీం, గట్టయ్య, ఓదెలు, శివ,సారయ్య, శ్రీనివాస్, స్వామి పాల్గొన్నారు.

మంథనిలో బీజేపీని మరింత బలోపేతం చేద్దాం

మంథని: నియోజకవర్గంలో బీజేపీ రోజురోజుకు బలపడుతోందని, ప్రజల అభిమానాన్ని మరింతగా కూడగట్టుకునేలా మంథనిలో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పార్టీ జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్ సూచించారు. మంథనిలోని పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకుడు అనిల్, రాష్ట్ర నాయకుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డితో కల్సి నియోజకవర్గంలోని అన్ని మండలాలా పదాధికారులు, ముఖ్యకార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈనెల 7న బూత్ కమిటీ సభ్యులతో మంథనిలోని ఎస్ఎల్‌బీ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో మీటింగ్ ఉంటుందని కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంతం నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీధర్‌బాబు నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారన్నారు. సీఎం కేసీఆర్‌ను ప్రజలు సాగనంపేందుకు సిద్ధమయ్యారన్నారు. రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తంచేశారు. సమావేశంలోనాయకులు కొండపాక సత్యప్రకాశ్, మహావాది రాముస్న, విజయ్ కుమార్, వేల్పుల రాజు, జంగపల్లి అజయ్, మల్కామోహన్ రావ్, సిరిపురం శ్రీమన్నారాయణ, బొమ్మన భాస్కర్‌రెడ్డి, కోయల్ కార్ నిరంజన్, బోగోజు శ్రీనివాస్, మట్ట శంకర్, ఎడ్ల సదాశివ్, బిరుదు గట్టయ్య, ఉడుముల విజయారెడ్డి, బండ వసంత రెడ్డి, మచ్చగిరి రాము, ఆకుల శ్రీధర్, పగే రంజిత్, రామగిరి నాగరాజు,చిలువేరి సతీశ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాంనాథ్

ఇంటింటికీ కాంగ్రెస్.. ఓటరు పరిశీలన

రామగుండం: రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే ఇంటింటికీ కాంగ్రెస్ పేరుతో ఓటర్లకు చేరువవ్వాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ పార్టీ క్యాడర్‌ను ఆదేశించారు. ఇందులో భాగంగా గురువారం కార్పొరేషన్ ఒకటో డివిజన్ హౌజింగ్‌బోర్డు కాలనీలో రామగుండం పట్టణ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్, కార్పొరేటర్ ముదాం శ్రీనివాస్ తదితరుల బృందం ఓటరు జాబితా ప్రకారం నేరుగా ఓటర్లను కలిసి అధికార పార్టీ వైఫల్యాలను వివరిస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను తెలియజేశారు. పార్టీ శ్రేణులు బొద్దుల శంకర్, మేడి శంకర్, ములుకుంట్ల సంజీవ్, మాచర్ల దామోదర్, సాయి, నరేశ్ తదితరులున్నారు.


ఓటరును గుర్తించి మాట్లాడుతున్న కార్పొరేటర్

మోడల్ స్కూల్‌కు వంటసామగ్రి అందజేత

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్ మోడల్‌స్కూల్ విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి గ్రామానికి చెందిన బొడ్ల వెంకటేశం వారి తండ్రి స్మారకార్థం రూ.30వేలు విలువైన వంటసామగ్రిని గురువారం అందజేశారు. ఈసందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ.. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కంకణాల భారతి, ప్రిన్సిపాల్ పద్మశ్రీ, విద్యాకమిటీ చైర్మన్ బాలకృష్ణ ఉన్నారు.

యువత లక్ష్య సాధనలో ముందుండాలి

పెద్దపల్లిరూరల్: దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఆధారపడి ఉందని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని ముందుకుసాగాలని సైకాలజిస్టులు వినోద్‌కుమార్, సురేందర్ అన్నారు. పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లిలోని జెడ్పీ పాఠశాలలో ట్రినిటీ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు మానసిక, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. క్రమశిక్షణ, ఏకాగ్రతతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గాండ్ల మల్లేశం, ఉపసర్పంచ్ ఓదెల రాజు, కార్యదర్శి కిరణ్, హెచ్ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

సుల్తానాబాద్‌రూరల్: ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యుడు మధుకర్‌రెడ్డికి ఆశావర్కర్లు వినతిపత్రం అందించారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్‌మిషన్ పథకానికి బడ్జెట్ పెంచాలని, 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జ్యోతి, ఆశా వర్కర్లున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

రామగిరి: మండలంలోని బుధవా రంపేట(రామయ్యపల్లి)కి చెందిన కన్నూరి శ్రీహరికి మంజూరైన రూ.15వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును సర్పంచ్ రజిత పంపిణీ చేశారు. శ్రీహరి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సపొందగా సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. గురువారం మంజూరైన చెక్కును అందించినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాయకులు దేవునూరి శ్రీనివాస్, పూదరి శ్రీనివాస్, అరెల్లి శ్రీని వాస్, బావు రాజమల్లు, కన్నూరి రాజేశ్, దేవునూరి తరుణ్, పాల్గొన్నారు.

ఆర్థికసాయం

జూలపల్లి: మండలంలోని వడ్కాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 1990–91 పదోతరగతి కలిసి చదువుకున్న మిత్రులు తన తోటి స్నేహితురాలు వెంకట్రావుపల్లెకు చెందిన భవానీ కూతురు ఉన్నతచదువులకు రూ.50 వేలు ఆర్థికసాయం అందించారు.

ముందస్తు అరెస్టు

ధర్మారం: మండలంలో మంత్రి హరీశ్‌రావు పర్యటనను అడ్డుకుంటారనే అనుమానంతో మండల కాంగ్రెస్ నాయకులను గురువారం ఉదయం అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం వరకు పోలీస్‌స్టేషన్‌లో ఉంచి సొంత పూచీకత్తుపై వదిలేశారు.

శబరిమలకు తరలిన అయ్యప్ప స్వాములు



యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీకి చెందిన 30 మంది అయ్యప్ప దీక్షాపరులు గురువారం ఇరుముడితో శబరిమలకు తరలివెళ్లారు. వెళ్లినవారిలో స్వాములు సుధాకర్‌రావు గురుస్వామి, స్టాలిన్‌గౌడ్, మారుపాక రాజయ్య, ప్రశాంత్ గౌడ్, ఉదయ్, సత్యనారాయణ ఉన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పెద్దపల్లి జిల్లా :
9951602934
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
మంథని : సాయికృష్ణ - 9533416178
పెద్దపల్లి : నరేశ్ - 8639544665
రామగుండం : సర్వర్ - 6281694028
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899